మహాత్ముడి సేవలు మరువలేనివి


మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ఎంపీపీ అంజమ్మ


స్వయం సహాయక సంఘ సభ్యులకు మొక్కలు అందిస్తున్న పీడీ రవికుమార్‌తో సర్పంచ్ తదితరులు


మొక్కలు నాటుతున్న ఎంపీపీ అంజిరెడ్డి, పీడీ శీనారెడ్డి


సంతనూతలపాడులో మొక్కలు పంపిణీ చేస్తున్న మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ రమణమ్మ


గాంధీకి నివాళులర్పిస్తున్న బాలినేని, మేయర్ గంగాడ సుజాత, వ్యాపారులు

ఒంగోలు: స్థానిక శ్రీబాపూజీ కాంప్లెక్స్‌లో మహాత్మా గాంధీ జయంతి ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యుడు బాలినేని శ్రీనివాస రెడ్డి హాజరై గాంధీ విగ్రహానికి, అదే విధంగా రాష్ట్ర అవతరణకు ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ మహాత్ముడు స్వాతంత్రోద్యమంలో జరిపిన అహింసా పోరాటం భావితరాలకు గుర్తుగా ఉండాలని, తద్వారా సమాజంలో శాంతి పరిఢవిల్లుతుందన్నారు. రక్తపు బొట్టు చిందకుండా స్వాతంత్ర్యాన్ని సాధించడం ద్వారా ఆయన్ను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలు కీర్తిస్తున్నారన్నారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ మహాత్ముని అడుగుజాడల్లో నడవడమే మనం ఆయనకు అందించే ఘన నివాళి అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణలు మాట్లాడుతూ మహాత్మాగాంధీ పేరుమీదుగా ఏర్పడిన కాంప్లెక్స్‌లో మహాత్ముని సేవలు గుర్తుచేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాలకవర్గ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. శ్రీబాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ కమిటీ అధ్యక్షుడు కోడూరి సత్యనారాయణ, ఆర్ఎస్, బియ్యపు వరదరాజం తదితర కమిటీ ప్రతినిధులు, వ్యాపారులతో పాటు వైఎస్సార్ సీపీ నగర నేత కటారి శంకర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులకు కమిటీ ప్రతినిధులు మహాత్ముని చిత్రపటాలు బహూకరించారు.

గాంధీ చిత్రపటానికి మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నాయకులు శిద్దా రాఘవరావు అంజలి ఘటించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని విజయవాడలోని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంఎల్‌సీ డొక్కా మాణిక్య వరప్రసాదరావుతో పాటు మహాత్మాగాంధీ సేవలను ఆయన కొనియాడారు.

చీమకుర్తి: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు సోమవారం చీమకుర్తి, సంతనూతలపాడు మండలాల్లో ఘనంగా నిర్వహించారు. చీమకుర్తిలోని లయన్స్‌క్లబ్, గెలాక్సీక్లబ్, ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌పీ కాలనీ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని లయన్స్‌క్లబ్ సభ్యులు ప్రారంభించారు. చీమకుర్తిలోని పలు డిపార్టుమెంట్‌లలో సేవలందిస్తున్న చిరు ఉద్యోగులను లయన్స్‌క్లబ్ సభ్యుల శాలువాలతో సత్కరించి నూతన వస్త్రాలను అందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ బీ.జవహర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు చలువాది బదరీనారాయణ, ప్రధాన కార్యదర్శి చలువాది రమేష్, ప్రస్తుత అధ్యక్షుడు నూనె హేమసుందర్, నూనె సుబ్రహ్మణ్యం, లయన్స్‌క్లబ్ ఇతర సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తొర్రగుడిపాడు గ్రామంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని మొక్కలు నాటారు.

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో..

రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుద్దంటి చిన వెంకటేశ్వర్లు, అంబటి వీరారెడ్డి ఆధ్వర్యంలో చీమకుర్తి బస్టాండ్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు పరాంకుశం శ్రీనివాసమూర్తి, పోకూరి రామకృష్ణారెడ్డి, గొల్లపూడి వెంకట్రావు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత గాంధీజీ

నాగులుప్పలపాడు: జాతి సమైఖ్యత కోసం అహర్నిశలు కృషి చేసిన మహాత్మా గాంధీ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు అన్నారు. మహాత్మ గాంధీ 154 వ జయంతి సందర్భంగా సోమవారం అమ్మనబ్రోలు పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి వైఎస్సార్ క్రాంతిపథం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొక్కలు నాటారు. నిడమానూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు గాంధీ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ స్టేట్ స్పెషల్ ఆఫీసర్ యాదాల అశోక్‌బాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పోలవరపు శ్రీమన్నారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కొలకలూరి విజయకుమార్, బత్తుల కొండయ్య, కోయి హనుమయ్య, కత్తి శివ, పరంధామిరెడ్డి, ఏపీఎం రవి, గ్రామస్తులు ఉన్నారు

సంతనూతలపాడు మండలంలో..

సంతనూతలపాడు మండలంలోని పంచాయితీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ దర్శి నాగమణి గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దుంపా రమణమ్మ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సంతనూతలపాడు బస్టాండ్‌లో వాసవీక్లబ్ సభ్యులతో కలిసి గాంధీ విగ్రమానికి దుంపా చెంచిరెడ్డి, దుంపా రమణమ్మ, దుంపా యలమందారెడ్డితో పాటు వాసవీ, మహిళాక్లబ్ సభ్యులు జీ.బదరీనారాయణ, పద్మజ ఆధ్వర్యంలో సభ్యులు నివాళులర్పించారు. వెలుగు డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దుంపా చెంచిరెడ్డి, రమణమ్మ, యలమందారెడ్డి మొక్కలను నాటి గాంధీకి నివాళులర్పించారు. ట్రిపుల్ ఐటీకి చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో గాంధీజయంతిని పురస్కరించుకొని స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

అందరూ మొక్కలు నాటి సంరక్షించాలి

సచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా గాంధీ జయంతిని పురస్కరించుకుని హరిత ప్రకాశం కార్యక్రమాన్ని మండలంలోని దొడ్డవరం గ్రామంలో స్వయం సహాయక సంఘ సభ్యులకు డీఆర్‌డీఏ వైఎస్ఆర్ క్రాంతి పథం పీడీ రవికుమార్ మొక్కలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులంతా కనీసం ఒక్క మొక్క నాటి దానిని సంరక్షించాలని కోరారు. అనంతరం ఆయన వాటర్ ప్లాంట్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ సర్పంచ్ సుబ్బారావు ఏపీఎం నరేంద్ర కుమార్ గ్రామ కార్యదర్శి సీసీలు వీవోఏలు పాల్గొన్నారు.

బాపూజీకి ఘన నివాళులు

మద్దిపాడు: జాతిపిత బాపూజీ 254వ జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ ఏఓ సుబ్బారావు మండల పార్టీ కన్వీనర్ మండవ అప్పారావు, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, సీనియర్ నాయకులు మోరబోయిన సంజీవరావు మజీద్, గుడ్డపాతల రవి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బెజవాడ రాము, పిట్టల ఆంజనేయులు, విల్సన్, తిప్పారెడ్డి కోటిరెడ్డి, మందా చిన్న, బొమ్మల దాసు, బొమ్మల రామాంజనేయులు, జయమ్మ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు సన్మానం

కొత్తపట్నం: పదవులు పొంది రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కో ఆప్షన్ మెంబర్, మండ ఉపాధ్యక్షులను సోమవారం ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కో ఆప్షన్ మెంబర్, మండల ఉప సర్పంచ్‌లను సన్మానించారు. ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు తాత ఉమమహేశ్వరి, కో ఆప్షన్ మెంబర్ బాజీలను సత్కరించారు. అల్లూరు, ఆలూరు, గాదెపాలెం మోటుమాల, పాదర్తి, కొత్తపట్నం, గమళ్లపాలెం, రంగాయపాలెం, కె.పల్లెపాలెం, కొత్తపట్నం, వజ్జిరెడ్డిపాలెం, రాజుపాలెం, ఈతముక్కల, మడనూరు, సంకువారిగుంట ఎంపీటీసీ మిట్నసల శాంతారావు, ఆరుమూళ్ల స్వాతి, పురిణి వెంకట్రావు, చలంచర్ల తిరుపతమ్మ, ఆళ్ల రవీంద్రరెడ్డి, బందారు రుక్మిణమ్మలు సన్మానం అందుకున్న వారిలో ఉన్నారు. సర్పంచ్‌లు కారాని జయరావు, కోడూరి గోపి, కట్టా సౌందర్య, గాలి స్వరూప, విశ్వనాథపల్లి ఆనందరావు, కొండూరు పోలమ్మ, గాలి జాలిరెడ్డి, మేడికొండ సునీత, గంగవరపు కోటేశ్వరరావు, గాదె సుబ్బారెడ్డి, కసుకుర్తి సుబ్బరత్నమ్మ, పూనూరు మాధవిలను కూడా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ రెండు సంవత్సరాల్లో మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపినందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని ఏపీ సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారని ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి కొనియాడారు. గాంధీ జయంతి పురస్కరించుకుని మండల స్థాయి అధికారులు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న సోమవారం ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత, ఈవోఆర్డి బాలచెన్నయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఏపీఎం రజియా సుల్తాన్ బేగం పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు మండలంలో మేరీ మాటి మేరా దేవ్-అమృత్ యాత్ర మండలంలో సోమవారం ఘనంగా జరిగింది. ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి ఆధ్వర్యంలో మేరీ మాటి మేరా దేవ్-అమృత్ కలష్ యాత్ర మహోత్సవం పండగ వాతావరణంలో నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ పరిధిలో మేరీ మాటి మేరా దేశ్-అమృత్ కలష్ యాత్ర నిర్వహించారు. గ్రామాల్లో మేళ తాళాల మధ్య సేకరించిన మట్టి, బియ్యాన్ని మండల పరిషత్ కార్యాలయానికి తీసుకొచ్చారు. కలశాలను పవిత్రంగా పూజించి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, ఎన్ఎస్ఎస్ నెహ్రూ యువజన కేంద్ర సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏలు పంచప్రాణ ప్రతిజ్ఞ, వీరులకు వందనం చేశారు. ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి మాట్లాడుతూ మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమం ప్రాముఖ్యత వివరించారు. ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత మాట్లాడుతూ అక్టోబర్ 22, 27న రాష్ట్ర పరిధిలో కార్యక్రమాలు నిర్వహించి అన్ని రాష్ట్రాల నుంచి సేకరించిన అమృత కలశాలను క్రోడీకరించి 28,30న న్యూఢిల్లీలో కర్తవ్య పద్‌లో ఉంచుతారని చెప్పారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటారు. జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

600 మొక్కలు పంపిణీ

ఆలూరు (కొత్తపట్నం): ఎన్ఆర్‌జీఎస్ పీడీ కె.శీనారెడ్డి, ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డిలు సోమవారం 600 మొక్కలు పంపిణీ చేశారు. గాంధీ 154వ జయంతిని పురస్కరించుకుని మొక్కల పంపణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు నుంచి అల్లూరు వరకు ఒకటన్నర కిలోమీటరులో 600 మొక్కలు నాటాలని చెప్పారు. దీనికి మొక్కలు ఖరీదు, వాటి సంరక్షణ కోసం రూ.4.20 లక్షలు కేటాయించామన్నారు. ప్రతి మొక్క బతికించాలని ఎన్ఆర్‌జీఎస్ అధికారులను ఆదేశించారు. అంజిరెడ్డి, శీనారెడ్డి, గ్రామస్తుల కలిసి మొక్కలు నాటించే కార్యక్రమం ప్రారంభించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, శీనారెడ్డిలు మొక్కలు పంపిణీ చేశారు. వెలుగు కార్యాలయం ఎదుట మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఏపీడీ పాలేటి వెంకటస్వామి, సర్పంచ్ పూనూరి మాధవి, ఏపీఎం రత్నజ్యోత్స్న, జేవీ చంద్రశేఖర్, టీఏ అచ్చుబాబు, గాదె కోటిరెడ్డి, ఏపీఎం షేక్ రజియా సుల్తాన్ బేగం పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో..

గాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని సోమవారం నాగులుప్పలపాడు ఎంపీపీ క్యాంపు కార్యాలయంలో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ యాదాల రత్నభారతి, గాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. డ్వామా ఆధ్వర్యంలో అగ్రహారంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో లిడ్ క్యాప్ స్టేట్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు పల్లెర్ల అంజిరెడ్డి, సర్పంచ్‌లు ఘట్టమనేని అశోక్, చిన్నం సురేష్, ఎంపీటీసీ లు పాద పవన్, పాలపర్తి రత్తయ్య, ఇస్తర్ల అంజయ్య, మద్దిసాని నాగేశ్వరరావు, చెరుకూరి రమేష్, ఏపీవో రవి తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు రూరల్: రూరల్‌లోని అన్నీ గ్రామ సచివాలయాల్లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఒంగోలు మండల పరిషత్ కార్యాలయంలో ఒంగోలు ఎంపీపీ పల్లపోలు మల్లికార్జున రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యాలయ ఏవో శ్రీనివాసరెడ్డి, ఏఈపీఆర్ శేషగిరి, ఏపీవో, ఏపీఎం పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యలయంలో ఒంగోలు తహసీల్దార్ పి.మురళి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేశారు. డిప్యూటీ తహసీల్దార్, ఎలక్షన్ డీటీ రఫీ, సర్వేయర్లు వెంకటేశ్వర్లు, రాజేష్, కార్యాలయ సిబ్బంది లావణ్య, రజిని, వీఆర్‌వోలు పాల్గొన్నారు. ఒంగోలు వ్యవసాయశాఖాధి కార్యలయంలో ఒంగోలు ఏవో కిషోర్‌బాబు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేయగా ఎంపీఈవోలు రామకృష్ణారెడ్డి, ఆదిరెడ్డి, అన్నీ సచివాలయాల వీఏఏలు పాల్గొన్నారు. ఒంగోలు మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈవో కిషోర్‌బాబు, ఏంఆర్‌సీలు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేయగా యరజర్ల పశు వైద్యశాలలో పశువైద్యాధికారి డాక్టర్ భూపాల్‌రెడ్డి త్రోవగుంట ఏడీఏ కార్యలయంలో ఏడీఏ, జెడ్పీ హైస్కూల్లో చల్లా బ్రహ్మయ్య, ముక్తినూతలపాడు జెడ్పీ హైస్కూల్లో హెచ్‌ఎం దేవసేన, కరవది జెడ్పీ హైస్కూల్లో రవి కుమార్, ఉలిచి జెడ్పీ హైస్కూల్లో కోటేశ్వరరావు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్వేరెడ్డిపాలెం సచివాలయంలో కార్యదర్శి భాగ్యలక్ష్మి, యరజర్లలో సర్పంచ్ రాములమ్మ, కార్యదర్శి రామకృష్ణ, వలేటివారిపాలెంలో సర్పంచ్ నలమోతు ఉషారాణి, కార్యదర్శి రంగారెడ్డి, దశరాజుపల్లెలో సర్పంచ్ శ్రీలక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి రేవతి కళ్యాణి, చేజర్లలో సర్పంచ్ చాగంటి రవికుమార్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసరావు, కరవదిలో సర్పంచ్ డి.కోటేశ్వరరావు, కార్యదర్శి వేమా శ్రీలక్ష్మి, ఎన్ఆర్‌జీఎస్ సిబ్బంది, ఉలిచిలో సర్పంచ్ మంచు మురళి, కార్యదర్శి సురేష్‌కుమార్, దేవరంపాడులో సర్పంచ్ వెంకటేశ్వరరావు, కార్యదర్శులు సుజాత, భారతి, శ్రీలక్ష్మి, బేబి, గుండాయపాలెంలో సర్పంచ్ సౌజన్య రామకృష్ణ, కార్యదర్శి ఆశీర్వాదం, చింతాయగారిపాలెంలో సర్పంచ్ నాయుడు శ్రీరాములు, కార్యదర్శి స్వప్న గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం గ్రామసభ నిర్వహించారు. కరవదిలో ఆర్యవైశ్య సంఘ నాయకులు పేరకం సుబ్బారావు ఆధ్వర్యంలో సంఘ నాయకులు వైశ్య బజారులో గాంధీజీ విగ్రహానికి, ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కరవది సర్పంచ్, కార్యదర్శి గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముక్తినూతలపాడులో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి రాయపాటి అంకయ్య నివాళులర్పించారు. అడ్మిన్ విజయలక్ష్మి, వీఆర్‌వో అంకిరెడ్డి పాల్గొన్నారు. త్రోవగుంటలో గాంధీజీ విగ్రహానికి అడ్మిన్ విజయలక్ష్మి, విజయశాంతి పూలమాలవేసి నివాళులర్పించారు. చేజర్ల సచివాలయం వద్ద సర్పంచ్ రవికుమార్‌రెడ్డి గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం సచివాలయ ప్రాంగణంలో సర్పంచ్, ఏపీఎం, కార్యదర్శి మొక్కలు నాటారు.


గాంధీకి నివాళులర్పిస్తున్న శిద్దా రాఘవరావు


కరవదిలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఆర్యవైశ్య నాయకులు


చీమకుర్తిలో విద్యార్థులను మానవహారంగా ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్


చీమకుర్తిలో నివాళులర్పిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు


స్వచ్ఛతా హీ సేవలో ట్రిపుల్ ఐటీ విద్యార్థినులు


ఎంపీడీవో కార్యాలయంలో గాంధీకి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ


కొత్తపట్నంలో కలశాలు పట్టుకున్న ప్రజలు


చీమకుర్తిలో చిరుద్యోగులను సత్కరించిన లయన్స్‌క్లబ్


మొక్కలు నాటుతున్న చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు


గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి


గెలాక్సీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన లయన్స్‌క్లబ్ సభ్యులు


నిడమానూరులో నివాళులర్పిస్తున్న ఎన్‌సీసీ సభ్యులు


సన్మానం అందుకుంటున్న ఎంపీటీసీలు, సర్పంచులు

క్లుప్తంగా

అంకయ్యకు అభినందనలు

ఒంగోలు రూరల్: వైఎస్సార్ సీపీ ఒంగోలు నగర కార్పొరేషన్ క్లస్టర్-1 నుంచి 15 డివిజన్‌ల వరకు అధ్యక్షునిగా నియామకం పొందిన రాయపాటి అంకయ్యను వివిధ డివిజన్‌ల అధ్యక్షులు, నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. రూరల్‌లోని ముక్తినూతలపాడులో జరిగిన కార్యక్రమంలో రాయపాటి అంకయ్య తొలుత వైఎస్సార్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున బాణసంచా కాల్చారు. ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి నమ్మకమైన నాయకునిగా, పార్టీకి నిజమైన కార్యకర్తగా సమర్ధతకు నిస్వార్థ రాజకీయానికి మారుపేరైన రాయపాటి అంకయ్యకు ఈ పదవి దక్కడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి, యువనేత ప్రణీత్‌రెడ్డికి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. డివిజన్ అధ్యక్షులు ఆర్.సీమోన్, దాసు వెంకట్రావు, సూదనగుంట మారుతి, రఘుపతి, పి.కోటేశ్వరరావు, కె.బ్రహ్మయ్య, కె.పున్నారావు, తిమోతి, అరవింద్, వివిధ డివిజన్‌ల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

స్వీపర్ కుటుంబానికి అండగా ఉంటాం


నగదు అందిస్తున్న దుంపా చెంచిరెడ్డి, దర్శి నాగమణి

చీమకుర్తి: స్వీపర్‌గా పనిచేస్తూ మృతి చెందిన ఏసురత్నం కుటుంబానికి అండగా ఉంటామని సంతనూతలపాడు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, సర్పంచ్ దర్శి నాగమణి అన్నారు. స్వీపర్ ఏసురత్నం ఆదివారం మృతి చెందటంతో మట్టి ఖర్చుల నిమిత్తం సోమవారం పంచాయతీ నుంచి రూ.10 వేల నగదును చెంచిరెడ్డి, నాగమణి చేతుల మీదుగా అందించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఎంఈఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

చీమకుర్తి: మండల ఎంఈఎఫ్ నూతన కమిటీ సభ్యులను సోమవారం చీమకుర్తిలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆలూరి చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా పాటిబండ్ల ప్రదీప్, గౌరవ అధ్యక్షునిగా పాటిబండ్ల కోటయ్య, ఉపాధ్యక్షునిగా కొమ్ము పిచ్చిరాజు, కోశాధికారిగా ఏ.జానీ, మహిళా నాయకురాలిగా గండి కుమారి, గౌరవ సలహాదారులుగా దైవభిక్షం, కార్యనిర్వాహక సభ్యులుగా మరో ఐదుగురిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు బొంతా ఏసుదాస్, జిల్లా నాయకులు తేళ్ల జాలరావు, బాబూరావు, ఐజాక్ పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రొఫెసర్ ప్రేమ్‌కుమార్ మృతి


ప్రొఫెసర్ ప్రేమ్ కుమార్ (ఫైల్)

ఒంగోలు టౌన్: ప్రముఖ కార్మిక నాయకుడు నాపూరి ప్రభుదాస్ కుమారుడు ప్రొఫెసర్ ప్రేమ్‌కుమార్ ఆదివారం అర్ధరాత్రి విశాఖ పట్టణంలో కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. ఇటీవల కిడ్నీ మార్పిడి చేయించినా ప్రయోజనం లేకుండాపోయింది. ప్రేమ్‌కుమార్ ప్రస్తుతం ఆంధ్రా యూని వర్శిటీలో ప్రొఫెసర్‌గా చేస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడు ప్రేమ్ స్టూడెంట్ ఫెడరేషన్‌లో క్రియాశీలకంగా వ్యవహరించారు. సోమవారం ఆయన భౌతిక కాయాన్ని ఒంగోలుకు తీసుకొచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, పార్టీ నాయకులు జాలా అంజయ్య, వై.సిద్ధయ్య, కాలం సుబ్బారావు, జి.రమేష్, రఘురాం, తంబి శ్రీనివాసరావు, గంథం నరసయ్య, అమీర్, కొండయ్య, సుబ్బారావు, ప్రసాద్‌లు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఒంగోలులో భారత్ జోడో మార్చ్

ఒంగోలు సెంట్రల్: గాంధీ మార్గమే ఈ దేశానికి శరణ్యమని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బీఆర్ గౌస్ అన్నారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుంచి అద్దంకి బస్టాండ్ మీదుగా గాంధీ రోడ్‌లోని గాంధీజీ విగ్రహం వరకు భారత్ జోడో మార్చ్ నిర్వహించారు. బాపూజి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజి గొప్పతనాన్ని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవి, రాష్ట్ర కార్యదర్శులు ప్రవీణ్, రాజశేఖర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గిద్ద యోను పాల్గొన్నారు.

ఒంటరి మహిళలకు చేయూత

ఒంగోలు సెంట్రల్: గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో నిరుపేద ఒంటరి మహిళలకు నెలకు సరిపడా నిత్యావసరాలు పంపిణీ చేశారు. గాంధీ పార్క్‌లో గాంధీ విగ్రహాలను పూలమాలలతో అలంకరించారు. గాంధీ ఆశయాలను నెరవేరుస్తామని ప్రతిజ్ఞ చేశారు. క్లబ్ ఫౌండర్ కూరపాటి రమేష్, వైస్ ప్రసిడెంటు అమృత శంకరరావు, మాజీ అధ్యక్షుడు సుబ్బయ్య పాల్గొన్నారు.

జనరల్ నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు జిల్లా జడ్జి వారి కోర్టులో

G.W.O.P.No.23/2023

గొల్లిపాటి శ్రీదేవి ... పిటీషనర్

Vs.

NIL ... రెస్పాండెంట్స్

[illegible]

బొడ్డు రామలింగం, పిటీషనరు అడ్వకేట్, ఒంగోలు.